# 'బార్' అసోసియేషన్ న్యాయవాదుల రాజస్థాన్ యాత్ర విషాదాంతం

## - బస్సు ప్రమాదంలో ఒకరు మృతి, పలువురికి గాయాలు

(ప్రభ న్యూస్ విజయవాడ)

రాజస్థాన్ విహార యాత్రలో పాల్గొన్న బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదుల బృందం ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యింది, దీంతో బెజవాడ బార్ అసోసియేషన్ తీవ్ర విషాదంలో మునిగింది. ఈ ప్రమాదంలో ఆల్ ఇండియా లాయర్స్ యునియన్ అధ్యక్షుడు , ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్ర ప్రసాద్ భార్య జ్యోత్స్న ప్రాణాలు కోల్పోగా పలువురికి తీవ్ర గాయాలయ్యాయి, దీనిపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. జ్యోత్స్న మహిళలు, విద్యార్థుల కోసం అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సమాజంలో గుర్తింపు పొందిన ఆమె మరణం చాలా బాధాకరం. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి సానుభూతి తెలుపుతూ సీఎం చంద్రబాబు నాయుడు, మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ గార్లు తమ సంతాపాన్ని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాజస్థాన్ సీఎం



భజన్‌లాల్‌ను సంప్రదించి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎంపీ కనకమేడల రవీంద్ర ఢిల్లీ పెద్దలతో చర్చించి, ప్రమాద బాధితులకు మంచి వైద్యం అందించేందుకు సూచనలు అందించారు. ఈ ప్రమాదంలో రాజేంద్ర ప్రసాద్ తీవ్ర గాయాలతో బయటపడగా, పదిమందికి పైగా న్యాయవాదులు తలకు, చేతులకు, కాళ్లకు గాయాలయ్యాయి. ప్రస్తుతం గాయపడినవారు రాజస్థాన్ బీవర్‌లోని అమృత్ కౌర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. కొందరిని డిశ్చార్జ్ చేశారు. బాధితులు రేపటికి విజయవాడ చేరుకోగలరని సమాచారం.

# మెగా జాబ్‌మేళాకు అనూహ్య స్పందన

(ప్రభ న్యూస్ విజయవాడ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ - సీడాప్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, విజయవాడ మరియు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ శిక్షణా కేంద్రం, విజయవాడ సంయుక్త అధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మంగళవారం విజయవాడ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ శిక్షణా కేంద్రం నందు జాబ్ మేళాలు నిర్వహించినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. విజయ సారధి,నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ శిక్షణా కేంద్రం అదనపు డైరెక్టర్ గుర్రం పవన్ కుమార్ సంయుక్తంగా తెలియజేసారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు మాట్లాడుతూ అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అధ్వర్యంలో ఈ రెండు జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. విజయ సారధి మరియు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ శిక్షణా కేంద్రం అదనపు డైరెక్టర్ గుర్రం పవన్ కుమార్ మాట్లాడుతూ, ఉద్యోగం చిన్నదా, పెద్దదా అన్న అపోహను యువత పెట్టుకోవద్దని, ఉద్యోగం చేసుకుంటూ వెళ్తే అదే ఆ వ్యక్తులను ఉన్నత స్థితికి తీసుకెళ్తుంది అని తెలిపారు. ఈ రెండు జాబ్ మేళాలలో ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, గోదావరి ఆంధ్రా కోఆపరేటివ్ సొసైటీ, జీనియస్ కన్సల్టెంట్స్ లిమిటెడ్, ఇంటిగ్రిటీ హోమ్ సొల్యూషన్స్, ఏ ఏ ఆర్ కె సెక్యూరిటీస్ అండ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్, రిలయన్స్ రిటైల్ లిమిటెడ్, ఫ్లిప్‌కార్ట్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫెడరల్ స్కిల్ అకాడమీ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారని వారు తెలిపారు. మొత్తంగా 156 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 50 మంది ఎంపిక కాగా మిగిలిన వారిలో 35 మంది షార్ట్ లిస్ట్ అయ్యారని తెలిపారు.



జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులు

## CHANGE OF NAME

I, **DANABOYINA SRINIVASA RAO** (Old Name), Resident of 9-88, GOUDAPALEM, VADLAMUDI VILLAGE, CHEBROLU MANDALAM, Guntur District, A.P- 522213, India. Hence I have changed my name to DANABOINA SRINIVASA RAO, S/O DAMABOINA BHIKSHALU Here after my name is known as **DANABOINA SRINIVASA RAO** (New Name).

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE CUM MOTOR VEHICLES, ACCIDENTS CLAIMS TRIBUNAL AT SURYAPET**
**I.A No: 814/2024 in I.A No. 265/2024, in M.V.O.P No: 117/2022**

**Between:**
Dirishanapu Daveedu, S/o late Jhon @ Kotaiah, Anathagiri (village), Suryapet Dt. ......Petitioner

**And**

Veta Naga Phanindhra and another .......Respondents

To,
**R1:** Veta Naga Phanindra, S/o Koteswara Rao, (Driver of APSRTC Bus bearing No. AP-11-Z-7491, Vidhayadharapuram depo.) R/o D.No. 7-44, Srinagar street, one Center, Gollapudi, near NTR statue, Vijayawada ......... 1st Respondent.
The above Mentioned Motor accident claim stands posted for notice to 1st Respondent (i.e) Veta Naga Phanindra, on 25-10-2024 in the above Mentioned court you appear personally or through Advocate by 10.30 A.M, Failing which you will be set exparte and the claim will be decided against you as For Order passed by the above mentioned court Hence informed to you

**D. MALLAIAH, D.VAMSHI**
Advocates, SURYAPET

# వరదలతో కూటమి నిజస్వరూపం బయటపడింది

**భవానిపురం,అక్టోబర్ 8 (ప్రభ న్యూస్) :** ఇటీవల విజయవాడ నగరంలో వచ్చిన బుడమేరు వరదలతో కూటమి నేతల అసలు స్వరూపం బయటపడిందని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సకాలంలో వరద సహాయక చర్యలు అందించడంతో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందినట్టు చెప్పుకొచ్చారు. దాతల నుండి వచ్చిన సాయాన్ని హారతి కర్పూరం చేశారని ఆరోపించారు.వరదలను చంద్రబాబు పండుగ చేసుకున్నారు. సంక్షోభం నుండి సంపద సృష్టించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. సకాలంలో వరద సహాయక చర్యలు అందించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. కూటమి అసలు స్వరూపం ఏమిటో బయటపడిందని ఆరోపించారు. ప్రజలు ఏమనుకుంటారో అని సిగ్గులేకుండా ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. వినాయక చవితి, దసరా చందాలు వసూలు చేసినట్లు చంద్రబాబు వరదలకు సహాయం నిధులను వసూలు చేశారన్నారు. రూ.368 కోట్లతో ఎంత మందికి భోజనాలు పెట్టారు,కొవ్వొత్తులకు, అగ్గిపెట్టెలకు రూ.28 కోట్లు ఖర్చు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుందని ఘాటుగా విమర్శించారు.




వెల్లంపల్లి శ్రీనివాసరావు

## శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **23.10.2024**న మ॥**03.00**గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942511663 | కొలుకుల శ్రీనివాస్ | తండ్రి శ్యామ్‌సుందర్ | 4/82 కప్పలదొడ్డి, గూడూరు మండలం, కృష్ణా, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ -521366 | 21/05/2024 | 203084.33 |

**వేలం తేది : 23.10.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

**సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

# రూ.115కే పామాయిల్ ప్యాకెట్ : జేసీ నిధిమీనా

(ప్రభ న్యూస్ విజయవాడ)

పెరిగిన వంట నూనెల ధరలను దృష్టిలో ఉంచుకొని ఈనెల 9వ తేదీ బుధవారం నుంచి అన్ని రైతు బజార్లలో రూ. 115కే పామాయిల్ ప్యాకెట్ అందుబాటులో ఉంచడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు.మంగళవారం జాయింట్ కలెక్టర్ నిధి మీనా.. పౌరసరఫరాల అధికారులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు తదితరులతో జిల్లా ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ధనల స్థితిగతుల మేరకు రైతు బజార్లలో గతంలో బియ్యం, కందిపప్పు తదితర నిత్యవసర సరుకులను తక్కువ ధరలకు రైతు బజార్లలో అందుబాటులో ఉంచడం జరిగిందని.. ఇదేవిధంగా ఇప్పుడు వంట నూనెల ధరలు పెరిగిన నేపథ్యంలో పామాయిల్ ను తక్కువ ధరకు అందుబాటులో ఉంచామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి పాపారావు, వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ది దుర్గా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

నెం. హెచ్.953, ఆర్ఆర్ అప్పారావు వీధి, వన్ టౌన్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్- 520001, ఫోన్: 0866-2568716

**స్వాధీనత ప్రకటన**
**అనుబంధం - IV - స్థిరాస్తి కొరకు**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్-8(1) క్రింద. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద ఏర్పాటు చేయబడిన.**

దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద **ది దుర్గా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలు/సహ రుణగ్రహితలు/రుణగ్రహీతల యొక్క న్యాయ వారసులకు **SARFAESI ACT 2002** యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసులో పేర్కొనబడిన మొత్తంతో పాటు పూర్తిగా చెల్లించేంతవరకు తదుపరి వడ్డీ మరియు చార్జీలు మొదలగువ వాటిని తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది.

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, ఇందుమూలముగా ప్రత్యేకించి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా సదరు రూల్ యొక్క రూల్ 9తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నారు.**

ప్రత్యేకించి దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరపకూడదు మరియు సదరు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే లోన్ రీకాల్ నోటీసులో పేర్కొన్న మొత్తంతో పాటు తదుపరి వడ్డీ, చార్జీలు మొదలగు వాటి కొరకు బ్యాంకు వారి చార్జీకి లోబడి ఉండగలరు.

హామీగల అస్తులు విడిపించుకొనుటకు, అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి **SARFAESI ACT 2002** యొక్క సెక్షన్ 13 యొక్క ఉప సెక్షన్ (8) యొక్క నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకురావడం జరుగుచున్నది.

| | |
|---|---|
| 1 | **రుణగ్రహీత (ల) యొక్క వివరాలు: ప్రధాన రుణగ్రహీత : తమ్మిన అమర్‌నాథ్, సహ-రుణగ్రహీత : తమ్మిన యగ్నేశ్వరరావు, ఇరువురి నివాసం:** డోర్ నెం.9-75-9, భీమనవారి వీధి, కొత్తపేట, విజయవాడ- 520001. **డిమాండ్ నోటీసు తేది: 20-05-2024 బకాయి మొత్తం కొరకు : రూ. 95,91,206/- 30-04-2024 నాటికి** తో పాటు పూర్తిగా చెల్లించేంత వరకు తదుపరి వడ్డీ మరియు చార్జీలు మొదలగునవి. **ప్రధాన శాఖ యొక్క లోన్ నెం. 010113101000238** లో.<br>**షెడ్యూలు-2: హామీగల ఆస్తి యొక్క వివరాలు: ఆస్తి యజమాని: తమ్మిన అమర్నాథ్:** డోర్ నెం. 9-75-9, భీమన వారి వీధి, కొత్తపేట, విజయవాడ- 520001. డాక్యుమెంట్ నెం. గిఫ్ట్ డీడ్ నెం. 3575/2013 తేది: 13-05-2013తో గాంధీనగర్ యొక్క సబ్ రిజిస్ట్రీ కింద అసెస్‌మెంట్ నెం. 51549, సర్వే నెం. ఎన్‌టిఎస్ నెం. 374 లో 143.55చ.గ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి కప్పు, జి+1 భవనం. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** ఇ షెడ్యూలు, 2వ ఐటం ఉమ్మడి త్రోవ, **దక్షిణం:** ఉమ్మడి త్రోవ, **పడమర:** తమ్మిన యగ్నేశ్వర్‌రావు యొక్క ఆస్తి, **ఉత్తరం:** 12-అడుగులు, త్రోవ. **స్వాధీనత తేది: 07-10-2024** |
| 2 | **రుణగ్రహీత (ల) యొక్క వివరాలు: ప్రధాన రుణగ్రహీత : తమ్మిన యగ్నేశ్వరరావు, సహ-రుణగ్రహీత : తమ్మిన అమర్నాథ్, ఇరువురి నివాసం:** డోర్ నెం.9-75-9, భీమనవారి వీధి, కొత్తపేట, విజయవాడ- 520001. **డిమాండ్ నోటీసు తేది: 20-05-2024 బకాయి మొత్తం కొరకు : రూ. 92,37,441/- 30-04-2024 నాటికి** తో పాటు పూర్తిగా చెల్లించేంత వరకు తదుపరి వడ్డీ మరియు చార్జీలు మొదలగునవి. **ప్రధాన శాఖ యొక్క లోన్ నెం. 010113101000239** లో.<br>**షెడ్యూలు-2: హామీగల ఆస్తి యొక్క వివరాలు: ఆస్తి యజమాని: తమ్మిన యగ్నేశ్వరరావు:** డోర్ నెం. 9-75-9, భీమన వారి వీధి, కొత్తపేట, విజయవాడ- 520001. డాక్యుమెంట్ నెం. గిఫ్ట్ డీడ్ నెం. 3574/2013 తేది: 13-05-2013తో గాంధీనగర్ యొక్క సబ్ రిజిస్ట్రీ కింద అసెస్‌మెంట్ నెం. 51549, సర్వే నెం. ఎన్‌టిఎస్ నెం. 374 లో 160.45 చ.గ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి కప్పు, జి+1 భవనం. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** తమ్మిన అమర్నాథ్ ఆస్తి, **దక్షిణం:** ఉమ్మడి త్రోవ, **పడమర:** భీమన వెంకటరత్నం ఆస్తి, ఇట్టి ఆస్తి గోడ, **ఉత్తరం:** త్రోవ 12-అడుగులు. **స్వాధీనత తేది: 07-10-2024** |
| 3 | **రుణగ్రహీత (ల) యొక్క వివరాలు: ప్రధాన రుణగ్రహీత : రాంపిల్ల హనుమ, సహ-రుణగ్రహీత : రాంపిల్ల జయప్రకాష్, ఇరువురి నివాసం:** డోర్ నెం.9-76-156, 1వ అంతస్తు, ఎస్ఎఎస్ టవర్స్, కెటి రోడ్డు, కొత్తపేట, విజయవాడ- 520001. **డిమాండ్ నోటీసు తేది: 20-05-2024 బకాయి మొత్తం కొరకు : రూ. 35,77,718/- 30-04-2024 నాటికి** తో పాటు పూర్తిగా చెల్లించేంత వరకు తదుపరి వడ్డీ మరియు చార్జీలు మొదలగునవి. **ప్రధాన శాఖ యొక్క లోన్ నెం. 010113101000258** లో.<br>**షెడ్యూలు-2: హామీగల ఆస్తి యొక్క వివరాలు: ఆస్తి యజమాని: రాంపిల్ల హనుమ,** డోర్ నెం.9-76-156, ఫ్లాట్ నెం. 3, 1వ అంతస్తు, ఎస్ఎఎస్ టవర్స్, కెటి రోడ్డు, కొత్తపేట, విజయవాడ- 520001. డాక్యుమెంట్ నెం. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 10996/2015 తేది: 16-11-2015 మరియు రెక్టిఫికేషన్ డీడ్ 11825/2015 తేది 07-12-2015 తో గాంధీనగర్ సబ్ రిజిస్ట్రీ కింద అసెస్‌మెంట్ నెం. 395348, సర్వే నెం. ఎన్‌టిఎస్ నెం. 289, 390, 391 లో 20 (అవిభాజ్య వాటా) చ.గ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి కప్పు, రెండు పడకల గదుల అపార్ట్‌మెంట్ భవనం, **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** పోతిన బైరాగి ఆస్తి, **దక్షిణం:** బంక వెంకన్న మరియు కామందుల ఎల్లయ్య యొక్క ఆస్తి, **పడమర:** కె టి రోడ్డు, **ఉత్తరం:** మరుపిల్ల చిన్న సన్యాసి, అద్దూరి లక్ష్మణ్ మరియు ఇతరుల ఆస్తి. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం. 4 యొక్క ఆస్తి, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఫ్లాట్ నెం. 2 యొక్క ఆస్తి, **ఉత్తరం:** ఉమ్మడి కారిడార్. **స్వాధీనత తేది: 07-10-2024.** |
| 4 | **రుణగ్రహీత (ల) యొక్క వివరాలు: ప్రధాన రుణగ్రహీత : తమ్మిన గౌరీ బాయ్, సహ-రుణగ్రహీత : తమ్మిన యగ్నేశ్వర్‌రావు, ఇరువురి నివాసం:** డోర్ నెం.9-76-156, 1వ అంతస్తు, ఎస్ఎఎస్ టవర్స్, కెటి రోడ్డు, కొత్తపేట, విజయవాడ- 520001. **డిమాండ్ నోటీసు తేది: 20-05-2024 బకాయి మొత్తం కొరకు : రూ. 65,26,543/- 30-04-2024 నాటికి** తో పాటు పూర్తిగా చెల్లించేంత వరకు తదుపరి వడ్డీ మరియు చార్జీలు మొదలగునవి. **ప్రధాన శాఖ యొక్క లోన్ నెం. 010113101000233** లో.<br>**షెడ్యూలు-2: హామీగల ఆస్తి యొక్క వివరాలు: ఆస్తి యజమాని: తమ్మిన గౌరీ బాయ్,** డోర్ నెం.9-76-156, ఎస్ఎఎస్ టవర్స్, కెటి రోడ్డు, ఫ్లాట్ నెం. 1 & 2, 3వ అంతస్తు, విజయవాడ- 520001. డాక్యుమెంట్ నెం. పార్టిషన్ డీడ్ నెం. 4012/2011 తో గాంధీనగర్ సబ్ రిజిస్ట్రీ కింద అసెస్‌మెంట్ నెం. 395165, సర్వే నెం. ఎన్‌టిఎస్ నెం. 289, 390, 391 లో 25 & 20 (అవిభాజ్య వాటా) చ.గ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి కప్పు, 3 పడక గదుల అపార్ట్‌మెంట్ & 2 పడక గదుల అపార్ట్‌మెంట్ భవనం, **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** పోతిన బైరాగి మరియు మొదలగు వారి యొక్క ఆస్తి, **దక్షిణం:** బంక వెంకన్న మరియు కామందుల ఎల్లయ్య యొక్క ఆస్తి, **పడమర:** కె టి రోడ్డు, **ఉత్తరం:** మరుపిల్ల చిన్న సన్యాసి, అద్దూరి లక్ష్మణ్ మరియు మొదలగు వారి ఆస్తి. **ఆస్తి సరిహద్దులు: ఫ్లాట్ నెం.1 (3-బిహెచ్‌కె) : తూర్పు:** ఉమ్మడి కారిడార్ మరియు మెట్లు, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. **ఆస్తి సరిహద్దులు: ఫ్లాట్ నెం.2 (2-బిహెచ్‌కె) : తూర్పు:** ఫ్లాట్ నెం. 3, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** లిఫ్ట్, ఉమ్మడి కారిడార్ మరియు మెట్లు. **ఉత్తరం:** ఉమ్మడి కారిడార్. **స్వాధీనత తేది: 07-10-2024.** |

**తేది: 08-10-2024,**
**ప్రదేశం: విజయవాడ**

**సం/- అధీకృత అధికారి,**
**ది దుర్గా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్**